# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|
| 1. | రసికరాజ తగువారము కామా? | వసుంధర | రు. 72-00 | రు. 60-00 |
| 2. | కథామహల్ - (1999) | 37 మంది రచయితలు | రు. 116-00 | రు. 95-00 |
| 3. | నేనూ-చీకటి (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | రు. 40-00 | రు. 30-00 |
| 4. | కాశీభట్ల వేణుగోపాల్ కథలు | కాశీభట్ల వేణుగోపాల్ | రు. 50-00 | రు. 40-00 |
| 5. | కథామహల్ - 2001 | 20 మంది రచయితలు | రు. 80-00 | రు. 70-00 |
| 6. | బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు | కవన శర్మ | రు. 75-00 | రు. 60-00 |
| 7. | కథామహల్ - 2002 | 38 మంది రచయితలు | రు. 116-00 | రు. 95-00 |
| 8. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | రు. 40-00 | రు. 30-00 |
| 9. | డా॥ చిత్తర్వు మధు కథలు | డా॥ చిత్తర్వు మధు | రు. 50-00 | రు. 40-00 |
| 10. | దిగంతం *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | రు. 40-00 | రు. 30-00 |
| 11. | మంచుపూవు *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | రు. 40-00 | రు. 30-00 |
| 12. | చిరునవ్వు వెల ఎంత? *(హాస్య కథలు)* | వసుంధర | రు. 150-00 | రు. 130-00 |
| 13. | గణిత విశారద *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | రు. 40-00 | రు. 30-00 |
| 14. | హంసగీతం *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | రు. 100-00 | రు. 80-00 |
| 15. | ఈతరం స్త్రీ *(నవల)* | అర్నాద్ | రు. 80-00 | రు. 70-00 |
| 16. | కథావాహిని - 2003 | 32 మంది రచయితలు | రు. 100-00 | రు. 80-00 |
| 17. | తపన *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | రు. 60-00 | రు. 50-00 |
| 18. | బంగారు రోజులు *(నవల)* | కవనశర్మ | రు. 40-00 | రు. 30-00 |
| 19. | నివేదన *(కావ్యం) (రెండవ ముద్రణ)* | రవీంద్రనాథ్ ఠాగూర్ | రు. 30-00 | రు. 25-00 |
| 20. | ఇరాక్ డైరీ | కవనశర్మ | రు. 40-00 | రు. 30-00 |
| 21. | శ్రీరాముని దయచేతను.. *(నవల)* | వసుంధర | రు. 100-00 | రు. 80-00 |
| 22. | కథావాహిని - 2004 | 34 మంది రచయితలు | రు. 100-00 | రు. 80-00 |
| 23. | పసిడి మనసులు | జి. జానకీశాస్త్రి | రు. 50-00 | రు. 40-00 |
| 24. | వెన్నెల కురిసిన రాత్రి | అక్కినపల్లి సుబ్బారావు | రు. 80-00 | రు. 70-00 |
| 25. | కథ కంచికి.... | ఎం.ఎస్. ప్రకాశరావు | రు. 50-00 | రు. 40-00 |
| 26. | కలకాలం నిలిచేది | తటవర్తి రామచంద్రరావు | రు. 150-00 | రు. 130-00 |
| 27. | కథావాహిని - 2005 | 30 మంది రచయితలు | రు. 100-00 | రు. 80-00 |
| 28. | అర్ధానుస్వారం | ఎన్. తారక రామారావు | రు. 150-00 | రు. 130-00 |
| 29. | 'రచన' అనువాద కథలు | 30 మంది రచయితలు | రు. 150-00 | రు. 130-00 |
| 30. | 'రచన' అనువాద నవలలు | ముగ్గురు రచయితలు | రు. 150-00 | రు. 130-00 |
| 31. | సాలెగూడు www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | రు. 50-00 | రు. 40-00 |
| 32. | రమణీయం | అనామకుడు | రు. 50-00 | రు. 40-00 |
| 33. | కథావాహిని - 2006 | 27 మంది రచయితలు | రు. 100-00 | రు. 80-00 |
| 34. | కథాప్రహేళిక కథలు | వివిన మూర్తి | రు. 100-00 | రు. 80-00 |
| 35. | బంధం | ఆర్నాద్ కథలు | రు. 150-00 | రు. 130-00 |
| 36. | ఔనా...! | డా॥ చిత్తర్వు మధు | రు. 80-00 | రు. 70-00 |
| 37. | చంద్ర కార్టూన్లు | చంద్ర | రు. 120-00 | రు. 100-00 |
| 38. | విలువల వెల ఎంత? | ఎలక్ట్రాన్ | రు. 150-00 | రు. 130-00 |
| 39. | ఐసిసియు (నవల) | డా॥ చిత్తర్వు మధు | రు. 100-00 | రు. 80-00 |
| 40. | శీలమా అది ఏమి? | అనామకుడు | రు. 100-00 | రు. 80-00 |
| 41. | ఘోష | కాశీభట్ల వేణుగోపాల్ | రు. 50-00 | రు. 40-00 |
| 42. | శంఖారావం | తురగా జయశ్యామల | రు. 80-00 | రు. 70-00 |
| 43. | వీరవిక్రమార్కుము (అను)బొమ్మలు చెప్పిన కథలు | పాలెపు బుచ్చిరాజు | రు. 80-00 | రు. 70-00 |
| 44. | తెలుగు నాటక సాహిత్య-హాస్యరస పోషణ | ఎన్. తారక రామారావు | రు. 150-00 | రు. 130-00 |
| 45. | నాకూ విశ్రాంతి కావాలి! | వి. రామలక్ష్మి | రు. 100-00 | రు. 80-00 |
| 46. | మీరు దొంగ కాదా మాస్టారూ! | కనుమూరి (కోడూరి) పద్మిని | రు. 50-00 | రు. 40-00 |
| 47. | ముళ్ళ కుర్చీలు | ఎలక్ట్రాన్ | రు. 50-00 | రు. 40-00 |
| 48. | బై...బై... పోలోనియా! (నవల) | డా॥ చిత్తర్వు మధు | రు. 130-00 | రు. 110-00 |
| 49. | కథావాహిని - 2007 | 26 మంది రచయితలు | రు. 130-00 | రు. 110-00 |
| 50. | సైన్సు నడిచిన బాట *(విజ్ఞాన వ్యాసావళి)* | కవన శర్మ | రు. 50-00 | రు. 40-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిస్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P.** పద్ధతి లేదు. DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్ ట్రస్ట్
1-9-286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

రచన ఇంటింటిపత్రిక

సంపుటి : 8
సంచిక : 5
ఆగస్టు : 2008

189

పేజీలు : 100
వెల : రూ. 20/-

ముఖచిత్రం : చక్రపాణి    చిత్రకారుడు : బాపు

చిరునామా :1-9-286/2/P, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500 044. ఫోన్ : (అ) : 2707 1500 (ఇ) : 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com www.rachana.net*

సంపాదకీయం..... 5

## కథలు

కథాపీఠం కథ :: మానవుడే మహనీయుడు - ఎస్.ఎస్.వి. రమణరావు 23
యజమాని - శాంతి ప్రభాకర్ 27
ప్రస్థానం - జి.యస్.కె. కరీముల్లా 40
కథాప్రహేళిక కథ :: మృగతృష్ణ 45
- ఇంద్రగంటి జానకీబాల
అనగనగా ఒక మంచి కథ 85
రంభాచక్రపాణీయం - భానుమతీ రామకృష్ణ

## సీరియల్ రచనలు

మెలికల మరులు - ఎలక్ట్రాన్ 12
రాణీగారి కథలు - సలీం 50
అమెరికామెడీ కబుర్లు - వంగూరి చిట్టెన్ రాజు 96

## ప్రత్యేక రచనలు

ఇంటలెక్చువల్ జీనియస్ చక్రపాణి - డా. అక్కినేని నాగేశ్వరరావు 56
చక్రపాణి ఒక రోల్ మోడల్ - డా. వెలగా వెంకటప్పయ్య 60
ఆచంద్రతారార్కుడు చక్రపాణి - వసుంధర 67
చక్రపాణి అమరజీవి! చందమామ చిరంజీవి! - దాసరి వెంకట రమణ 70
కార్ట్యూనులు - బాపు 95

## శీర్షికలు

ఉత్తర రచన 6
పజిలింగ్ పజిల్ నిర్వహణ : డా॥ ఎన్. సురేంద్ర 8
సాహితీ వైద్యం - వసుంధర 32

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

**నెల నెలా రెండు కథలకు, చెరో అర్థ వెయ్యిన్నూట పదహారు రూపాయలు బహుమతి!**

*శ్రీ జనార్దన మహర్షి తెలుగు చలనచిత్రరంగ రచయితగా అందరికీ సుపరిచితులు. 'వెన్నముద్దలు' రచయితగా సాహితీప్రియుల నాకట్టుకున్నారు. ఇటీవలే 'గుడి' నవలను, నేరుగా, పుస్తక రూపంలో ప్రచురించారు. ఆయన ప్రతీ నెలా 'రచన'లో ప్రచురింపబడే కథల (అనగనగా ఒక మంచి కథ; అనువాద కథ; కథాపీఠం కథలు మినహాయించి)లో రెండింటికి చెరో అర్థ వెయ్యిన్నూటపదహారు రూపాయల బహుమతి యివ్వ సంకల్పించారు. జూన్ '08 'రచన'లో ప్రచురింపబడిన* – ఎటు? ఎందుకు? :: చావా శివకోటి; చచ్చిపోయి బతికున్నవాడు = బతికుండీ చచ్చినవాడు :: భాగవతుల రామారావు *కథలను ఈ బహుమతికి అర్హమైనవిగా నిర్ణయించడం జరిగింది. బహుమతి పొందిన కథకులకు అభినందనలు!*

*బహుమతి ప్రదాత అందజేసిన చెక్కులను కథారచయితలకు పంపడం జరిగింది.* – సంపాదకుడు

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**

పి.ఆర్. మార్కెటింగ్
1-2-559/సి, మొదటి అంతస్థు,
నల్లకుంట, హైదరాబాద్-44
ఫోన్: 040 -27612041

***సంపాదకుడు***

**వై.వి.యస్.ఆర్.యస్. తల్పశాయి**

***అసోసియేట్ ఎడిటర్***

'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

'ఝునక్ ఝునక్ పాయల్ బాజే', 'దో ఆంఖే బారా హాత్', 'నవ్‌రంగ్' హిందీ సినిమాలూ, 'మాయాబజార్', 'పాతాళ భైరవి', 'మిస్సమ్మ' తెలుగు సినిమాలూ అందుబాటులోకి వచ్చినప్పుడల్లా చూడ్డం యిష్టం. అలా వాటిని కొన్ని పదులసార్లు చూడ్డం జరిగింది. వాటిల్లో ఏ ఒక్క సన్నివేశమూ తొలగించి చూడ్డం సాధ్యం కాదు. అలాగే మాటలూ, పాటలూనూ! వీటి సృష్టికర్తలు వి. శాంతారాం; నాగిరెడ్డి-చక్రపాణిగారలు కావడం యాదృచ్ఛికం! తన అనువాదాల్తో శరత్‌బాబుని తెలుగు రచయితే అన్న భావం కలిగించిన చక్రపాణిగారు ఆయన నవలలను తెరకెక్కించలేదు. ఓ 'దేవదాసు'గానీ, ఓ 'బడదీదీ'గానీ ఆయన 'చమక్కు'కు ఇమడకపోవడం కారణం కావచ్చు.

విజయావారి చిత్రాల్లో చందమామ వెన్నెలకు ఓ ప్రత్యేక స్థానం ఉంటుంది తప్పనిసరిగా. 'చందమామ' కుటుంబ పత్రికకూ భారతీయ భాషల్లోనే కాకుండా ఆంగ్లంలోనూ ఒక విశిష్ట స్థానం ఉంటుందని చెప్పడం సూర్యకాంతిలో కొవ్వొత్తి వెలుగును చూడ్డం వంటిది. అరవైయ్యేళ్ళ 'చందమామ' ప్రస్థానంలో నాటికీ నేటికీ స్థూలంగా పెద్ద మార్పు కనపడదు. అంటే చక్రపాణిగారిది అరవయ్యేళ్ళ క్రిందటి నూరేళ్ళ ముందుచూపు అని అవగతమవుతుంది మనకి. దీన్లో ముఖ్యంగా గోచరమయ్యేవి వయసురాని వారూ, వయసైన వారూ సులభంగా చదువుకోతగ్గ సైజులోని అక్షరాలు, అన్ని రచనలూ సరళమైన భాషలో ఉండడం, రచనను సుస్పష్టంగా వ్యక్తీకరించే చిత్రాలు. 'చందమామ'కు లబ్ధప్రతిష్ఠులైన రచయితలు అందుబాటులో ఉంటూ రావడం ఒక వరమైతే, నిష్ణాతులైన చిత్రకారులు లభించడం మహా గొప్ప వరం! దశాబ్దాలు గడిచినా ఆ చిత్రాలు మన మనోఫలకం మీద ముద్రించబడి ఈ నాటికీ కనుల ముందు ఆవిష్కృతమౌతూ ఉంటాయి. కథానుగుణమైన ఆ చిత్రాలు త్రీ డైమన్షనల్ ఎఫెక్ట్ కలిగి ఉండడం అందుకు ముఖ్యకారణం! ఇలా చెప్పుకుంటూ పోతే 'చందమామ' గురించి అరడజను డాక్టరేట్ సిద్ధాంత గ్రంథాలకు సరిపడా విషయాలు, విశేషాలు మనకు దొరుకుతాయి.

శ్రీ చక్రపాణిగారి శతజయంతి సందర్భంగా వారిని మరోసారి గుర్తు తెచ్చుకుని తలుచుకోవడంలో భాగంగా ఈ సంచికలో కొన్ని పేజీలు ప్రత్యేకించడం జరిగింది. ఈ సందర్భంగా మూడు రచనలను అందజేసిన డా॥ వెలగా వెంకటప్పయ్యగారికీ, ప్రత్యేకంగా రాసిన వసుంధరగారికీ, 'చందమామ' వారికీ మా కృతజ్ఞతాభివందనాలు. అడిగిందే తడవుగా తమ చిత్రాల్ని పునఃప్రచురించడానికి అంగీకరించిన శ్రీ బాపుగారికి ఎన్నెన్నో కృతజ్ఞతాభివందనాలు!

*శతజయంతి సందర్భంగా, 'చందమామ'కో నూలుపోగుగా, ఈ సంచికను శ్రీ చక్రపాణిగారి దివ్యస్మృతికి అంకితం చేస్తున్నాం!*

**189**

**ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

# ఉత్తర రచన



## నెమిసిస్

జులై 2008 'రచన'లో ప్రచురితమైన తాడిగిరి పోతరాజుగారి 'నెమిసిస్' కథ చదివి ఈ లేఖ వ్రాయాలనిపించింది. 'నెమిసిస్' అసలు కథ కాదు. అది ఒక కావ్యం. ఇటీవల కాలంలో ఇంత మంచి కథ చదవలేదు. 21వ శతాబ్దపు పది బెస్ట్ కథలు ఇంకో వందేళ్ళ తరువాత ఎవరైనా ఎన్నిక చేస్తే అందులో ఉండతగిన అర్హత ఈ కథకి ఉందని నేను నమ్ముతున్నాను.

మానవ స్వభావంలో ఉండే దోపిడీ గుణం, తనకంటే బలమైన వారికి భయపడి అల్పప్రాణులపై దౌర్జన్యం చేసే స్వభావం, మిగిలిన ప్రాణులను మానవజాతి అణచివేసే విధానం, పరిణామక్రమంలో మానవుడు సుప్రిమసీ సాధించడానికి కారణమైన అతడి తెలివి వేసే వెర్రితలలు, ప్రకృతితో జీవవైవిధ్యంతో కలిసి మనుగడ సాగించాల్సిన మనిషి వాటిని అణగదొక్కుతున్న, దోపిడీ చేస్తున్న పద్ధతి, మానవుడికీ ప్రకృతికీ ఉండాల్సిన సమన్వయం, సంయమనం ఇవన్నీ ఈ కథలో చర్చించబడ్డాయి. చెప్పకనే ఎన్నో విషయాలు చెప్పిన కథ 'నెమిసిస్'. నెమిసిస్ అంటే పాప పరిహారం. కథలో జరిగింది అదే! ఈ కథలో క్రౌర్యం మూర్తీభవించిన స్వార్థపరుడైన పటేల్ పాత్రకు మానవీయ విలువలు కలిగిన పాలేరు పాత్రకు కాంట్రాస్ట్ కూడా రచయిత చాలా నైపుణ్యంగా చూపారు. తెలుగులో ప్రకృతికీ, మనిషికీ మధ్య ఉండే సంబంధాన్ని చర్చించిన కథలు, జీవవైవిధ్య పరిరక్షణను చర్చించిన కథలు చాలా తక్కువగా వచ్చాయి. డా. కేశవరెడ్డి 'అతడు అడవిని జయించాడు' తర్వాత అటువంటి రచనలు రాలేదనుకుంటాను. అంతటి గాఢత, లోతైన విశ్లేషణ గల కథ 'నెమిసిస్'. ప్రచురించిన మీకు, రచయితకు అభినందనలు.

– ఎం.ఎస్. కౌముదీదేవి (వరంగల్)

కథా నిలయం

కాళీపట్నం రామారావు (1)

తేది 14.7.08

రచన సంపాదకులకు, నమస్కారం

ఈ నెల రచన పత్రిక సంపాదకీయంలో 'రాచకొండ రచనా సాగరం' పంపిణీ గురించి మీ అభిప్రాయాలు వెల్లడించారు. దాని ప్రతుల పంపిణీ బాధ్యత తీసుకున్న నేను నా అనుభవాలు కూడా పాఠకులకు తెలియజేయవలసిన అవసరం, బాధ్యత ఉందని భావించి ఈ లేఖ.

పుస్తకాలలో ఎక్కువ భాగం — అందవలసిన 'అల్పజీవుల'కు అందకుండా వెనకటి రావిశాస్త్రి అభిమానుల షోకేసులోకి చేరిపోయాయని అందుకు కారణం ఒకే భావ సారూప్యత కలిగిన వ్యక్తుల ద్వారా మాత్రమే పంపిణీ చేయడం అనే మీ ఆవేదనగా నాకు అర్థం అయ్యింది.

భిన్న భావ సారూప్యత కలిగిన వారితో కూడా నేను ఈ గ్రంథ పంపిణీ విషయమై సంప్రదించాను. ఉదాహరణకు విరసం. గత పాతికేళ్లుగా విరసం, అనేక కార్యక్రమాలు కలిసి

Visakha Bank 'A' Colony, Srikakulam - 532 001 Ph : 08942-220069 Cell: 94405-78506

చేశాం. మనమధ్య మీరు ఊటంకించిన భావ సారూప్యతకు భిన్నమైన మరో భావ సారూప్యత ఉండే ఉంటుంది కదా! మిమ్మల్ని పంపిణీ విషయమై మూడు సార్లు సంప్రదించమని అర్థించాను. మీకున్న కారణాల వల్ల మీరు అంగీకరించలేదు. అందుకు మిమ్మల్ని నేను తప్పుపట్టలేదు.

పుస్తకాలు అమ్ముడు పోయిన ఆ రెండు నెలల కాలంలో కొన్ని వందల ఫోను మన రాష్ట్రంలోనే కాకుండా ఇరుగు పొరుగు రాష్ట్రాల్లోని సాహిత్య అభిమానుల నుంచీ — ముంబయి ఢిల్లీ, పూనే, కోల్‌కతా వంటి నగరాలలో ఉండే సాహిత్య అభిమానులకు కూడా [illegible] అందరం చేకుండా ఫోన్లు చేసారు.

అలాగే ఆ సంఖ్యకు మించిన ఫోన్లు కూడా అందుకొన్నా నేనింకా అందుకుంటూనే ఉన్నాను. పుస్తకాలు ఎవరెవరి వద్ద లభించగలవో — కోరిన వారికి చెప్తూ — వారి ఫోను నెంబర్లిచ్చి మిత్రుల ద్వారానో, బంధువుల ద్వారానో ఆ పుస్తకాన్ని సంపాదించుకోవాల్సిందిగా కోరుతూ మెసేజ్‌లు చేశాను. అలా చాలా మంది సంపాదించుకున్నట్టు తిరిగి ఫోన్లు కూడా చేశారు,

కథానిలయం

# కాళీపట్నం రామారావు ③

మీరు నా మాటలను విశ్వసించగలిగితే పుస్తకాలలో కనీసం 70% ఎవరి చేతుల్లోకి వెళ్ళుంటే బాగుంటుందని మీరు భావించారో వారికే అందేయి.

చివరిగా — కథ సిరీస్ ఎంపిక అసంతృప్తిగా భావిన వారంతా అటువంటి వార్షిక సంకలనాలను వేరు వేరు సిరీస్‌గా తెస్తున్నారు. మీరు కూడా ఏటా 'కథా వార్షిక' పేరున తెస్తున్నారు కదా! రాచకొండ రచనా సాగరం ప్రచురణ పద్ధతి, పంపిణీ పద్ధతి వల్ల ఆ గ్రంథానికి, ఆ గ్రంథకర్తకూ తగిన న్యాయం జరగలేదని మీకనిపించినప్పుడు మీరూ, భావ సారూప్యత గల మీ మిత్రులూ న్యాయం చేయడానికి పూనుకోవాలి కదా! ఆ పని చేయండి

కారా మాష్టారు

Visakha Bank 'A' Colony, Srikakulam - 532 001 Ph : 08942-220069 Cell: 94405-78506

# మానవుడే మహనీయుడు




**అన్నీ ఉన్న ఆకు అణగి మణగి ఉండడానికి కారణం ఉన్నవన్నీ దాన్ని అణచి ఉంచడవే. మన ప్రజాస్వామ్యంలో సామాన్య పౌరుడు అన్నీ ఉన్న ఆకు — వసుంధర**

"గిన్నెలు తోమడం ఆపి బయటకి రాయే, మనోడు పెండ్లి సేసుకుని పెండ్లాంతో వచ్చిండు" గట్టిగా అరిచాడు యాభైఏళ్ళ ముసలాయన.

సిటీలో రైల్వే ట్రాక్ ప్రక్కనే వున్న స్లమ్ కాలనీ అది. దాదాపు ముప్ఫై గుడిసెలున్నాయక్కడ.

చేతులు చిరిగిన చీర చెంగుతో తుడుచుకుంటూ నలభై ఏళ్ల ముసలిదొకతె గుడిసె బయటకు వచ్చింది. వయసు నలభైయేగానీ, ఒక పదేళ్ళు ఎక్కువగానే అంచనా వేస్తారు ఎవరైనా ఆమెను చూడగానే. ముగ్గుబుట్ట వంటి తల, ముడుతలు తేరిన దేహం. ఎదురుగుండా మెడలో పూలదండల్తో నిలబడివున్న కొత్త దంపతులు కొడుకు, కోడల్నిద్దరినీ తీక్షణంగా చూసిందామె.

"నాయనా, మన వంశాచారం తెలుసు గదా?" గంభీరంగా అన్నదామె

"తెలుసు తల్లీ తెలుసు" అంతే గంభీరంగా అన్నాడు కొడుకు.

"నీ పెండ్లాముకు తెలుసా?" మరింత గంభీరంగా అన్నదామె

"తెలుసు అత్తా తెలుసు" వారందరికంటే మరింత గంభీరంగా అన్నదామె

"ఏంటీబాస, నాటకాలోళ్ళు ఊసులాడుకున్నట్టు, సరిగా మాట్టాడెండహె" నోట్లోంచి చుట్ట తీసి, యిస్సుగా అన్నాడు ముసలాయన.

అందరూ అతని వైపు కోపంగా చూశారు.

"ఏంటలా సూత్తారు, ఏం తెలుసో సెప్పమను" ఆరిపోయిన సుట్టని జాగ్రత్తగా నేలమీద బోర్లించిన గిన్నె కింద దాస్తూ అన్నాడు ముసలాయన.

కొత్త పెళ్ళికూతురు గొంతు సవరించుకుంది.

"ఆడపిల్ల పుడితే మగపిల్లాడు పుట్టేదాకా, మగపిల్లాడే పుట్టినా, ఆడపిల్ల పుట్టేదాకా పిల్లల్ని కంటూనే వుంటాను" 'అంతేగదా' అనబోయి, పక్కనున్న ముసలోణ్ణి చూసి "అంతేగందా?" అంది. అప్పుడు ఆ నలభైలో అరవై తల్లి 'మరి నువ్వేం సేస్తావురా?' అన్నట్టు కొడుకు వంక చూసింది. కొడుకు గొంతు సవరించుకున్నాడు.

"మనకు తెలిసిన డాక్టరు ఒకాయనున్నాడు. చిన్నప్పటినుంచి, మన జంక్షన్ దగ్గర ఆయన కారు ఆగినపుడల్లా నేనే ఆయన కారు తుడుస్తున్నాను. ఆయన దగ్గరే మాయావిడ్ని సూపిత్తాను. ముందే ఆడపిల్లో, మగపిల్లో కనుక్కుంటాను. మగపిల్లోడయితే పర్లేదు. ఆడపిల్లయితే..." అతని పెదవుల మీద పాత సినిమాల విలన్ సత్యనారాయణ లాగా చిన్న చిరునవ్వు మెరిసింది. అందరూ ఒక్కసారిగా రామాయణం సినిమాలో రాక్షసులలగా పెద్దగా పెడబొబ్బపెట్టి, గట్టిగా నవ్వుతూ, ఇంకా గట్టి గట్టిగా ఇలా అరిచారు.

"పిల్లల్ని పుట్టించడం మన పని. పెంచడం దేవుడి పని. పెరగడం వారి పని."

"నాయనా పదవి వచ్చింది. దీవించు నాయనా"

విశాఖపట్నం కింగ్‌జార్జి హాస్పిటల్‌లో కార్డియాలజీ జనరల్ విభాగం అది.

"నువ్వింక ఈ దిక్కుమాలిన, ముష్టి గవర్నమెంటు ఆసుపత్రిలో వుండవలసిన అవసరం లేదు నాయనా, వెంటనే ప్రైవేటు ఆసుపత్రికి షిఫ్టు జేయిస్తా"

"ఏం పదవి నాయనా? ఎవరు యిచ్చారు?" కొత్త సినిమాల్లో ఎమ్మెస్ నారాయణలాగా అడిగాడు, బెడ్ మీద గత పదిహేను రోజులుగా మాటామంతీ లేకుండా పడుకున్న తండ్రి.

"ఎమ్మెల్యే పదవి నాయనా, పెజలే యిచ్చారు"

"పెజలే యిచ్చారు? చాలా ఆశ్చర్యంగా వుందే! నీకింత ఫేస్ వాల్యు వుందని నాకే తెల్దు నాయనా!! సరే, ఎందుకిచ్చారు? ఎలా గిచ్చారు?"

"ఎందుకిచ్చారో నాకు తెల్దుగానీ, ఎలా గిచ్చారో తెలుసు సెప్పమందువా" గొంతు సవరించుకున్నాడు కొడుకు

"రెండు మర్డర్లు జేయిపించినా, మూడు మర్డర్లు జేస్తానని భయపెట్టినా, కులంతో

**ఎస్.ఎస్.వి. రమణారావు**

**కథాపీఠం పురస్కారం పరిశీలనకై కథలకు ఆహ్వానం!**

*ప్రతీనెలా ఒక కథకు 'కథాపీఠం' పురస్కారం (రు.1,116/-) అందజేస్తున్నాము. పాత, కొత్త రచయితలన్న తేడా లేకుండా నిర్దేశించుకున్న కొన్ని ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న కథలను ఎంపిక చేస్తూ వస్తున్నాము. కొంతకాలంగా 'ఈ శీర్షికకు ప్రత్యేకంగా కథలు పంపవచ్చా?' అని కొందరు రచయితలు అడుగుతూ వస్తున్నారు. తప్పకుండా! 'కథాపీఠం' పురస్కారానికి తగినవనుకున్న కథలను రచయితలు ప్రత్యేకంగా పంపవచ్చు. పురస్కారానికి సరిపోవనుకున్న కథలను సాధారణంగా ప్రచురించడానికి ఇష్టపడేవారు మాత్రమే ఈ శీర్షికకు కథలు పంపాలి. హామీపత్రం, స్టాంపులంటించి స్వంత చిరునామా గల కవరు జతచేయడం వంటి నిబంధనలు మామూలే!*

*మంచి కథలకు పురస్కారం ఇవ్వాలనే మా అభిలాషకు రచయితల సహకారం లభిస్తుందనే మా నమ్మకం!*

– సంపాదకుడు

గొట్టినా, మతంతో గొట్టినా, చిరునవ్వుతో గొట్టినా, ఏడుపుతో గొట్టినా, కాళ్ళ మీద పడి కాకా బట్టినా, కేబరే డాన్సర్ల బెట్టి మతి పోగొట్టినా"

"ఆహా! వీటన్నిటికి డబ్బెవరిచ్చారు నాయనా?"

"పెజలే యిచ్చారు"

"పెజలే యిచ్చారా? డబ్బులు, పదవీ రెండూ యివ్వడానికి, నీలో అంత ఏముంది? అర్థం కాలేదు నాయనా?"

"ఏహె, అదికాదు" కొడుకు మొహంలో యిసుగు కనబడింది.

"డబ్బులొకరిచ్చారు. పదవి ఏరొకరిచ్చారు. అర్థమయిందా?"

"కొద్దిగా అర్థమయింది. మరిప్పుడు నువ్వేం సెయ్యబోతున్నావు నాయనా?"

"డబ్బులిచ్చినోళ్ళకి? డబ్బులు వడ్డీతో సహా తిరిగి ఇచ్చేస్తా"

"మరి పదవిచ్చినోళ్ళకి?"

"ఆళ్ళకి నా హృదయపూర్వక సానుభూతి తెలియజేస్తున్నా నాయనా"

"ఆ!"

❖ ❖ ❖

"అక్కా, ఎగ్జామ్ వుంది. ఈ క్వొశ్చన్ ఆన్సర్స్ వప్పచెప్పించుకోవా?" అడిగాడు ఏడో తరగతి చదువుతున్న సునీల్.

ప్రశ్నలగడం మొదలుపెట్టింది సునీల్ అక్క సౌమ్య.

"ప్రభుత్వము అనగానేమి? అది చేయు పని ఏమి?"

''రాజకీయ నాయకులు మరియు అధికారులను కలిపి ప్రభుత్వమందురు, ప్రభుత్వము చేయు పని ఏమనగా, 'ప్రజల వద్ద నుండి పన్నులు, ప్రపంచ బ్యాంకు లేదా మరి ఏ యితర ఫైనాన్స్ సంస్థలనుండైనా వడ్డీకి అప్పులు, తీసుకుని, ఆ సొమ్ములో సింహభాగము తమ పార్టీకి, అధికారులకి పోగా, మిగిలిన భాగము ప్రజలకై వెచ్చించు ప్రయత్నము చేయుట అని చెప్పవచ్చును"

"రాజకీయ నాయకులు అనగానెవరు?"

"సాధారణముగా వీరు అపరిమితమైన ధనవంతులైయుందురు. రాజకీయములలో చేరి ధనమును సంపాదించితిరా లేక ధనమును సంపాదించిన తరువాత రాజకీయములలో చేరితిరా అన్న ప్రశ్నకు మొదటి సమాధానమే సరియైనది అని చెప్పవలసియుండును. కాని, ప్రస్తుత పరిస్థితులలో ధనవంతుడు కానివాడు రాజకీయములలో ప్రవేశించే అవకాశము లేదు"

''ప్రభుత్వాధికారులు, ప్రభుత్వ కార్యాలయముల గురించి వివరించుము"

"ప్రభుత్వ కార్యాలయములన్నీ సాధారణముగా అవినీతి కూపములై విరాజిల్లు తుండును. గతములో ఒక ముఖ్యమంత్రి గారు, దేశములోని అన్ని రాష్ట్రముల ముఖ్య మంత్రుల సదస్సులో, వారి రాష్ట్రములో ఏయే ప్రభుత్వ కార్యాలయములో అవినీతి ఎంతెంత పెర్సంటేజి యున్నది అన్న విషయముపై యొక పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ కూడా యిచ్చితిరి. ఈ అవినీతి అధికారులను పట్టుకొనుటకు 'ఏసిబి' అను ఒక డిపార్ట్‌మెంటు వున్నప్పటికీ, ఆ డిపార్టు మెంటు కూడా అవినీతిమయమగుట చేత, అడ్డుకట్టలేని అవినీతి అంతటా స్వేచ్ఛగా విరాజిల్లుతున్నది. కాని, ఈ అవినీతి ఆర్జన ద్వారా సంపాదించిన డబ్బును, ప్రభుత్వ బాండ్లలోనూ, పొదుపు సేవింగ్స్ స్కీముల లోను, వారి పిల్లల విద్యకై డొనేషన్ల రూపం లోనూ యింకా వేరు వేరు విధము లుగాను

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

## కథాపీఠం పురస్కారం వివరాలు

ప్రత్యేక న్యాయనిర్ణేతలు ఎంపిక చేసిన కథలకు **'కథాపీఠం పురస్కారం'** (రు.1,116/-) అందజేస్తున్నాము. దీంతోపాటుగా ఒక జ్ఞాపిక కూడా కథారచయితకు పంపడం జరుగుతోంది.

ఈ శీర్షికకు పరిశీలనార్థం కథలను ప్రత్యేకించి పంపవచ్చు. మాకు ప్రచురణార్థం అందిన కథల నుంచి కూడా ఈ పురస్కారానికి కథలను ఎంపిక చేయడం జరుగుతోంది.

ఈ పురస్కారాన్ని ఎవరైనా తమ తరపునగానీ, తమవారి తరపునగానీ అందజేయ వచ్చును. అందుకుగాను **రు.1500/-** పంపవలసి ఉంటుంది.

- సం.

## సీక్వెల్



# రాణిగారి కథలు

### సలీం

**"తాత్త..."** అంది సమీర. వాళ్ళమ్మవైపు చూసి, బోసి నోరు తెర్చి, చిగుళ్ళు కన్పడేలానవ్వి మరలా "తాత్త" అంది.

"చూశారా చూశారా... మనమ్మాయికి మాటలొస్తున్నాయి. మొదటగా అత్త అనకుండా తాత అనింది చూశారా" ఉద్విగ్నంగా అంది రాణి.

"విన్నాను" రాణిని ఉడికిస్తూ అన్నాను.

"అదే... తనలా అనటం వింటూ చూశారు కదా. మా నాన్నగారు వింటే ఎంత సంతోషపడేవారో"

"దానికి మానాన్న కూడా తాతే అవుతాడు. అది మొదట పలికిన తాత అనే పిలుపు మానాన్న నుద్దేశించే"

"సరే. అలానే అనుకుందాంలెండి. ఇప్పటినుండి అనేవన్నీ మానాన్ననుద్దేశించే"

"ఇటువంటి తికమకలుండకూడదనే మా ముస్లింలు నాన్న నాన్నని దాదా అని, అమ్మ నాన్నని నానా అని అంటారు"

"బడాయిలొద్దు. పిల్లలు మాటలొచ్చేటప్పుడు తాత, అత్త అంటారు తప్ప నానా, దాదా అనరు" అని నాలిక్కర్చుకుని "రమ్మని పిలవడానికి పిల్లలు దా...దా అంటారుగా. అది విని మీవాళ్ళందరూ దాదా అంటున్నారని మురిసిపోతారేమో" అంది.

అంత సంతోషంగా మాట్లాడ్తున్న రాణి చప్పున ఉదాసీనంగా మారిపోయింది. పండువెన్నెల కురిపిస్తున్న ఆకాశం అకస్మాత్తుగా మేఘావృతమై అంధకారాన్ని విరజిమ్మినట్లు...

నేను కంగారు పడి "ఏమైంది" అని అడిగా.

రాణి కళ్ళల్లో నీళ్ళు... "మా అమ్మానాన్న, మీ అమ్మా నాన్న మన మీద అలిగి వెళ్ళి దాదాపు సంవత్సరం కావొస్తుందండీ. అసలింత పట్టుదల్లకు పోతారనుకోలేదు. మతం అంత బలమైందా? దాని ముందు అనుబంధాలు దిగదుడుపా? మన పిల్లని లలితా దేవి అని పిల్చినా నాజియా సుల్తానా అని పిల్చినా అది వాళ్ళకి మనవరాలు కాకుండా పోతుందా? కనీసం చంటిపిల్ల అచ్చటా ముచ్చటా చూడాలనిపించలేదా? ఈ కుల మతాలు మనుషుల్లోని సున్నితత్వాన్ని చంపేసి వాళ్ళ హృదయాల్ని పాషాణాలుగా మార్చేస్తాయా"

"నేనలా అనుకోను. వయసులో పెద్ద వాళ్ళు కదా. పైకి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తారు. కొద్దిగా మనం లొంగినట్టు కన్పిస్తే చాలు... వెన్న ముద్దలా కరిగిపోతారు. వాళ్ళక్కావల్సింది అహం తృప్తి పడటం. మనవలూ మనవరాళ్ళ ముందు ఓడిపోని తాతలుంటారా ఎక్కడైనా? కొడుకులూ కూతుళ్ళ కన్నా చాలా బలమైన అనుబంధం వాళ్ళ మధ్య పెనవేసుకుపోయి ఉంటుంది"

"మరి మా వాళ్ళూ మీ వాళ్ళు ఎందుకు కనికరించటం లేదు?"

"మనం సరిగ్గా ప్రయత్నించలేదేమో"

"మీ ముందేగా ఆర్నెల్ల క్రితం మానాన్నకు ఫోన్ చేస్తే సమాధానం ఇవ్వకుండా నిశ్శబ్దాన్ని నా మొహం మీద కుమ్మరించారు. ఆ తర్వాత ఎన్నిమార్లు ప్రయత్నించినా అదే తంతైతేనేగా విసుగు పుట్టి మానేశాను"

"నా విషయమూ డిట్టోనే... మీ నాన్న సేరు మానాన్న సవాసేరు"

"నాకిప్పుడో ఆలోచన తట్టింది. మా యింటికి ఫోన్ చేసి పాపకు మాటలొస్తున్నాయనీ, తాత అంటోందని చెప్తాను. వాళ్ మాట్లాడకున్నా పర్లేదు. వింటే చాలు. పరుగెత్తుకుంటూ రాకపోతే నా పేరు మార్చుకుంటాను"

"నిజంగా వస్తారా?"

"తప్పకుండా వస్తారు"

"ఒకవేళ రాకపోతే పేరు మార్చుకుంటానన్నావుగా. ఏమని మార్చుకుంటావు?"

"మీ ఇష్టం"

"అనార్కలి అని పెట్టుకో. బావుంటుంది"

"సరే. వస్తే మీరు పేరు మార్చుకుంటారా? కరటక శాస్త్రి అని పెట్టుకోండి. కన్యాశుల్కం చదివినపుడు ఆ పేరెందుకో తమాషాగా అన్పించి బాగా గుర్తుండిపోయింది" అంది నవ్వుతూ. వాళ్ళమ్మ నవ్వటం చూసి సమీర కూడా తాత్త అంటూ నవ్వింది.

రాత్రి తొమ్మిది కావడానికి మరో పది

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# మళయాళ మంత్రం




**బాపు బొమ్మల కథలు : బాపు-రమణ:**

1/4 డెమ్మీ: 464 పేజీలు : వెల. రు. 495/- US $ 60 మాత్రమే!

పుస్తకం ఖరీదు డిడి/యం.ఓ. ద్వారా పంపిన వారికి,

ఖర్చులు భరించి, రిజిస్టర్డు పోస్టులో పంపగలము.

వాహిని బుక్ ట్రస్ట్

DD to be drawn in favour of "VAHINI BOOK TRUST"

payable at "HYDERABAD" and sent to :